

సందెవేళ. గోర్జలో అడుగు పెట్టేసరికి గారయ్యగారి మంద బేపి. 'భౌ' మంటూ మీద పడబోయింది. 'శా...' అని కేకేసి చేతిలో సిలవరి చెంబు పైకెత్తగానే, యేఁవీఁ యెరగనట్టు వెనక్కెళ్ళిపోయింది కుక్క.

"యెర్రిముండా! నీ యింబలి నాక్కాబాలే!" అని కుక్కని చీవాట్లేసి, జడుసుకున్నందుకు "థూ థూ..." అంటూ ముమ్మారు గుండెల మీద ఊసుకుంది సంగి.

గోర్జకి రెండు పక్కలా పూరిళ్ళ వాసం. కడుపులో మంటలు కళ పెళ లాడుతుండగా. ఎర్రవి నల్లవి ఆకారాలు ఆ ముంజూర్లలో మసుల్తున్నాయి.

వాడకట్టు జనానికి వెలుగూ చీకటీ ఒకటే నేమో. లేక వెలుక్కన్నా చీకటే దగ్గిరదో! సంగి విస విసా నడుస్తోంది వూళ్ళోకి.

"బాసే, ఓలె బోడీ! యెనకీదిని పుణుకుల సుబ్బయ్య దుకానం తెరిసుందా?" అంది సంగి.

"యేఁవెందుకూ?" అంటూ యెదురు ప్రశ్న వేసింది బోడి.

ఇంకో అప్పుడైతే సంగికి కోపంవచ్చేదే. "నా విటడిగితే నువ్వటడుగుతావేఁవేఁ! వుంటె వుందన్నాదా సెప్పోతే నేదన్నాదా" అంటూ తగువుకి దిగేది.

కాని యివేళ తగువు పెట్టుకోలేదు. ఎందుక్కావాలో చెప్పింది. బోడిమాత్రం తనబుద్ధి పోనిచ్చుకుందికాదు.

"యెళ్ళి సూసుకోయే" అంటూ వెళ్ళిపోయింది.

అప్పటికీ సంగికి కోపం రాలేదు.

"వాడ్డోలమ్మ! మనిసికంత నెచ్చు కూడదు. పుట్టేప్పుడే మిడిసిపడితే, పిందప్పుడే రాలిపోతాదని సావెత!" అంటూ ముందుకుపోయింది.

రెండడుగులు వేస్తే గోర్జ చివరౌతుంది. మలుపుతిరిగితే కోవటి సీతయ్య కొట్టుంది. అక్కడికి పదిబారలుంటుంది పుణుకుల సుబ్బయ్య దుకాణం.

కొట్టుమీద పెట్రొమేక్సులైటు, కోవటాయన వ్యాపారంలాగే. జోరుగా వెలిగిపోతోంది. ఆ వెలుర్లో సంగి మెడలో పగడాలూ పూసలూ మకిలి మకిలిగా మెరుస్తున్నాయి. దాన్ని పేలాదే కొత్త పిన్నీసులు జిగజిగలాడుతున్నాయి. అడుగడుక్కీ వెలుతురు దగ్గరకాగా. కళ్ళకి మొహానికీ కితకితలై, తల వోరగా పెట్టి నడుస్తోంది సంగి. కొట్టు దాటగానే, వెనకనున్న నీడ ప్రక్కన తిరిగి ముందుకొచ్చింది. బారెడు గోచిగుడ్డ మొలకు చుట్టుకొన్న బ్రహ్మరాక్షసిలాటి నీడన్నూసి, "శా! పయ్యటగుడ్డ మరిసిపోనాను!" అనుకుంది సంగి.

*

పుణుకుల సుబ్బయ్య తనకొట్టుకి యిటీవల పెట్టుకున్న పేరు — "శ్రీ వీరవేంకట సత్యనారాయణా విలాస్ కాఫీ క్లబ్బు" పెద్దవీధికి సెంటర్లో వుంటుందది. దాకలి యర్రయ్యా పకు వులపాకని ఆదును చేయించి, బోర్డు తగిలించేడు. బేరం వున్నా లేకున్నా జాంవుపొత్తిందాకా కొట్టు ముయ్యడు. ఎవరేనా ప్రశ్నిస్తే —

"పీకులెల్డు. పొద్దలాఅమ్మేది ముత్తువైతే, పొద్దోయి అమ్మేది పందుం." అంటాడు సుబ్బయ్య.


ఏటంటే "గ్యాప్" అంటాడు దాసు.

సుబ్బయ్య తానో పెద్ద "యిగటదారి" నను కుంటాడు. తను వెలిగేచోట యింకొకళ్ళ వెలిగితే వొప్పడు దాసు, అతడు కొట్లో వున్నంతసేపూ, సుబ్బయ్య గల్లా పెట్టిమీదకూడా, అధికారం దాసుదే.

దాసుకి పిల్లలున్నారు కాని పెళ్ళంలేదు. పిల్లల్ని పెంచడానికి ఓ అత్తా, అడిగినప్పుడల్లా డబ్బివ్వడానికో వాడినా వున్నారు. అంచేత. అతడు పట్నంలో వుండనప్పుడల్లా సుబ్బయ్య హోటల్లోనే వుంటాడు. సుబ్బయ్య అడ్డమైనగడ్డి లొంచీ అంతోయింతో సొమ్ము లాగినట్టే, దాసు ఉనికివల్ల కూడా కొంతసొమ్ము చేసుకోగలడు.

కొత్తకారు కుర్రాళ్ళు "సువ్వోఁ ట్రాన్సిస్టరైనా కొనవుర, దద్దా!" అంటారు. "ఎందుకు మన దాసు లేడా? యెయ్యి రేడియోల పెట్టు!" అంటాడు సుబ్బయ్య తడుముకోకుండా. కుర్రాళ్లకూడా వొప్పేసుకుంటారు.

# హింస




**కాళీపట్నం రామారావు**

విజయే. దాసున్నచోట రేడియోలూ గీడి యోలూ అక్కర్లేదు. చెప్పినముచ్చట చెప్పకుండా యేళ్ళతరబడి చెప్పగలడు. నవ్వుల బండి; నడిచే గ్రామఫోన్. కపిలవాయి రామనాథశాస్త్రి దగ్గర్నుండి ఘంటసాలదాకా. అందర్నీ అనుకరించగలడు.

వంగి పుణుకుల సుబ్బయ్య టీకొట్టు చేరుకునే ముందు, దాసు ఓ ముచ్చట చెపుతున్నాడు.

"...అయితే– ఏమైవెలాగుంది తెల్సా? యే కాలేజీగర్లూ– అన్దు; ఆ.లో కటింగ్ మెడా. ఆ.మినీకట్టు బేకూ, లంగామీద వోణీ, జానా బెత్తెడు పైటా— దాతీ ముందుకు తోసేసి. నడుం విటారుగ నిలబెట్టి, కిందభాగం అలా అలా వూపుతూ నడుస్తోంది. చేతిలో చూడం వంటె పావలా వెడల్పు కేన్వాస్ బేగ్ పట్టుకుంది.

"ఎవర్రా? యెవతిది? యెత్తు వీలుట రెవతేనా కొత్తగా దిగుతోందా?" అనుకుంటూ. ఆ యెంబడే నడుస్తున్నాను. ఏణుకు లెర్రువు దాటుకొచ్చి, ఇది వస్తోంది. ఇదేట్రా, నడ్రోడ్డు మీద ఇది వస్తోందనుకున్నాను, ఆ– యెనక గోర్జిలోకి రాగానే, పెండెల్లోకి దారితీసింది. అప్పటికీ వాకనుమానం యెమ్మీ లేదు. ఏదో, అడపిల్ల మరుక్కెళ్ళిందనుకున్నాను. నేనూ పెండె దాటుకున్నాను. అపక్క కమ్ముల కుప్పలేవా. అటి మధ్య, యిలాగ వొంగోని రైకిప్పతోంది. ఇంక చెప్పొద్దా, నాకనుమానం వేసింది.

"ఐతే మన పనెలాగుంది – అప్పటికే మూడోజుల్నై పట్నంలో మకాం; యిలాగ. కాళ్ళు పీక్కుపోయి. కళ్ళు లోతుకుపోయి. జేబీలో డబ్బులన్నీ చెలిపోయి–యెప్పుడు, యెప్పుడొచ్చి కొంపను పడతానా; యిన్ని మెతుకులివి యెప్పుడు మంచంమీద వాల్తానా– అన్నట్టుంది. అలా కైవులో యిది; అయితే, కడుపునిండిన పులైనా నరవాసన తగిలే అణుచుకోలేనట్టు, మనసు అటూ యిటూ అటూ కొట్టుకుపోతోంది.

"ఇంతలో గంట "టింగ్ టింగ్" లాడించుకుంటూ, బొక్కి సైకిలు బ్రియా బ్రియా లాగిస్తూ యేనుగ్గున్నల్లా వొచ్చేస్తున్నాడు. యండాడపత్రెం. అతిగాణ్ణి "ఓహో!" అంటే "ఓహో." అని పాగనంపేసరికి యెనకనుండి యిద్దరు వుప్పు కాఫీదోళ్ళు వొస్తున్నారు. అట్నా పోయినారనుకుంటే దశవిశలాడుతూవచ్చి డబ్బున దిగబడింది యిసకలో– యేటీగె తట్పండీ

గొల్లుమన్నారు వింటున్నవాళ్ళు

హమ్మ! యిహ లాభంలేదురా. అది తిరిగి పోయేను. అయితే కాళ్ళుముందుకు పడవు.

"యెవతిది? యెవత్తైతే మాత్రం యెనకా ముందు సూడకండా పెండిల్లో కెలాగెళ్ళింది? అంటె. దీనికి ఈ మటీ కొత్త కానన్నమాట? మనం నెరగని గదేకాని ఈ మటిలో యెవతుందీ? వరే. యెవత్తోవుంది. పెండిల్లో కెందుకెళ్ళినట్టు మన కోసమే అనుకోడానికి. నేను దాటింది లగాయితూ, ఒకపాలి తిరిగి సూశ్ళేదే; సూశపోతే యెవరికోసం వెళ్ళింది? యెవరికోసం కాపోతే రైకెం యిప్పాలి?

"ఇలా తర్జన భర్జన చేసుకుంటూ, నాలుగడుగులేసేను. ఎందుకో యెనక్కి సూసై, పెండిల్లోని మనిషి గబగబొచ్చేస్తోంది."

"ఆం!" అన్నాదొకడు.

"సూడను మనిషి యేషం పూరామారిపోయింది"

"అంటే?"

"ఆ మనిషొంటిమీద ఆ రైకా లేదు అప్పుడేసుకున్న ఆ వోణీలేదు. ముందు కట్టిన లంగా లేదు."

అయన్నీ యిప్పి సంచిలో దాచేసింది. సుబ్బ కుచ్చిళ్ళ కోక కట్టి, వొంటిమీద బాడీకూడా తొడిగింది. సంచి చేత్తో పట్టుకుని, జర్జరా చేస్తోంది."

ఆ మనిషేనా?"

"నేనూ అలాగే అనుమానపడ్డాను. అయితే నడకదే, మనిషి వాటంవదే. చేతిలో సంచీ – అదే. జడిప్పి మెటకొప్పొకటి ముడిచింది."

"ఏం చేందుకు?"

"వెళ్ళడుగురా– మీ యింటికి దగ్గిరేవుంది!" అన్నాడు దాసు. అడిగినవాడు కుర్రవాడవడంతో అంతా ఘొల్లుమన్నారు.

అదొకపాలి యెనక్కి తిరిగుంటె. దాన్ని పోల్చేసి వుండునన్నాడు తెలికల తవిటయ్య. "మొహంసూసినా, పోల్చలేక పోన్నాడు కంసాలి పాంబం. ఏటీ – అంతమారిపోయిందేటి" అన్నాడు సుబ్బయ్య. "మారిపోడంవా . యిలా గిలాక్కాదు!" అంటూ వర్ణన ఆరంభించేడు గంవంళ్ళ సూరయ్య.

సుబ్బయ్య నోరువెళ్ళకు వింటుంటే "ఆపేరం పేదోనూడు" అన్నాడు దాసు.

—సరిగ్గా అప్పుదేవచ్చి వింటుంది సంగి.


• • •

పాక పొడుగునా, రెండు దిక్కులా రెండు మట్టి అరుగులున్నాయి. వాటిముందు పసుగుడు కర్రలమీద బల్ల చెక్క లేసి మేకులు కొట్టిన బెంచీలున్నాయి. ముందున ఎత్తుగా ఓ అరుగు. దానిమీద అద్దాలపెట్టిలో రొట్టెలూ, బిస్కెట్లూ, వాటికి పట్టిన కొన్ని కండచీమలూ వున్నాయి. ఆ పక్కని పకోడీల బేసినూ, పూరీకూరల గిన్నెలూ అడుగు మడుగుల్తో మురిగ్గా వున్నాయి. వాటిపక్కగా గల్లా పెట్టె. చుట్టూ చుట్టా బీడీ కిళ్ళీసామాన్ల చిల్లరదొక్కులూ వున్నాయి. పాకకి అవతల చివర తడికల్తో తయారైన కిచనుంది. ఓట్లమోతలు పెద్దసైజు బర్మా రులాంపు వెలుగులో, జనం అన్నిదిక్కులా కూర్చున్నారు.

"ఏంవే గుంటా, యేటి కావాలి?" అన్నాడు సుబ్బయ్య.

"రెండు గళాసుల టీయ్ యియ్యమంది మా యమ్మ" అంటూ సిలవరిచెంబు చూపింది సంగి.

"పంపినావే" అన్నాడు సుబ్బయ్య. "పాలై పోయినాయ్" అని బొంకుదునా, అనుకున్నాడు కొంతసేపు. కాని "పావలా డబ్బులుమాత్రం యెలావస్తాయి?" అనుకుంటూ కూచున్న




చోట్నుంచి లేచేడు. తగ్గించివుంచిన లాంతరు హెచ్చిస్తూ తడికవెనక్కెళ్ళేడు.

"జానే, ఓలెగుంటా! నువ్వెవరి బొట్టివే?" అన్నాడు దాసు.

కొట్టుంటుందో. మూసేస్తాకో? వుంటే— పాలుంటాయో. బపోతాయో? అవపోతే– టీ పేసిస్తానంటాడో. బద్ధకిస్తాడో?— ఇలా లక్ష అనుమానాల్తోవచ్చిన సంగికి టీ దొరుకుతుందనే భరోసా కలగ్గానే కొండెక్కినంత సంతోషం వయ్యింది. సొమ్ము తీసుకునే అయినా– ఆ రాత్రప్పుడు టీచేసి యిస్తున్న సుబ్బయ్యా, సరదాగా మాటాడుతున్న మనిషిని, బేరం చూడమని పంపిన ఆ పెద్దమనుషులూ. చాలా మంచి వాళ్ళలా కనిపించేరు. అంచేతే—

"నాను ఆవాల జగ్గమ్మ కూతుర్ని" అంది సంగి కలుపుగోలుగా.

ఆవాల జగ్గమ్మ పేరు వినగానే అక్కడున్న వాళ్ళంతా మొహామొహాలు చూసుకున్నారు. దాసు, గంవంళ్ళ సూరయ్యవంక "అవునా?" అన్నట్టు చూడగా "అవునదే" అన్నట్టు తమాషాగా తల కదిపేడు సూరయ్య.

"అవునే– ఆవాల పైడమ్మ నీకేంవవుద్ది?" అన్నాడు దాసు.

మా యప్పే" అంది సంగి ఆత్రంగా.

ఆ గొంతు వినగానే దాసుకళ్ళు ఒక్కక్షణం మెరిసేయి. వెంటనే బోల్డు ఆశ్చర్యపడిపోతున్నట్టు చూసేడు.

ఓలెగుంటా. నువ్వు ఆవాలపైడి సెల్లిలివా! సెప్పవేం! యిలా రా" అన్నాడు దాసు.

దాసులాటి పెద్దల్ని పూరంతా యెరిగుంటారు. వాళ్ళకి పూరందర్నీ తెలిసుంటుందని సంగి అనుకోలేదు. అంచేత అనుమానంగా చూస్తూ అక్కడే వుండిపోయింది.

దాసు మళ్ళామళ్ళా పిలుసుంటె "వాలె, యెల్లే గుంటా! యినపడదేటి! పెద్దోళ్ళచేత అన్నిసార్లు పిలిపించుకోకూడదు" అంటూ కొందరు చీవాట్లేసేరు.

దాంతో సంగి బెరుగ్గా కదిలి చురుగ్గా దగ్గిరికెళ్ళింది. దాసు ఆమెను సొంతబంధువు లమ్మాయిలా దగ్గిరికి తీసుకున్నాడు. "అవునే, నీపేరేం పేరూ?" అంటూ ఆరంభించి కొంతసేపు దాని సొంతభోగటా అడిగేడు.

"యీ పొందాల తావళం యెక్కడిదే?" అంటూ ఆ తావళం కొంతసేపు పరిశీలించేడు.

"ఈ పిప్పీసులు నా కెరువిస్తా?" అంటూ మెడమీచ్చేయేసి, చెవిలో యేదో అన్నాడు. దాన్ని కవ్వించి నవ్వించి అప్పుడు అసలు ప్రశ్నలు బయటికొదిలేడు.

సంగికి తండ్రి– "పిన్నప్పుడే పోనాడు" పైడమ్మకొక. "యింక అప్పసెల్లునేరు" అన్న ఒకడున్నాడు కాని." ఆడు ఇల్లరికం పోనాడు." అదిల్లాగ్గేసింది. తగువులొచ్చికాదు. వాళ్ళమ్మ అనలెవ్వరితో తగూలాడదు" అక్కణ్ణుంచి వాళ్ళన్న– "యేంసాయిం సెయ్యేడు? సెయ్య దానికి అదికే యింకొళ్ళ గంజి పోయ్యాల" "అళ్ళన్న– అప్పాసాయిం సెయ్యేదు; పేతనైతే అప్పేసునుగాని. దానికి సాదు.

'ఏం! మీబావొప్పడేటి." అన్నాడు దాసు.

జవాబు చెప్పడానికి ఒక క్షణం ఆలోచించింది సంగి. అంత అభిమానంగా మాటాడేవోరి, మర్యాద పెట్టడం తప్పనిపించింది, ఆ పిల్లకి.

'మాయప్ప మా బావ నొగ్గేసింది" అంది కిందికి చూస్తూ.

ఆ మొహం చూసేక దాసువంటి పెద్దమనిషి కూడా "ఏంవీ" అని కెలకటానికి నోరొచ్చింది కాదు.

"మారు మనువు సూసుకుందేటే?" అన్నాడు అదో పెద్ద తప్పు కాదన్నట్టు.

సంగి లేదంది తలతిప్పుతూ.

"అయితే, యిప్పుడెక్కడుందీ?"

"యిక్కావటం."

"మరి బువ్వో?"

"కూలిపేస్తాది" అంది తలెత్తి

దాసు తలెత్తకండానే అందరివంకా చూసేడు. అందరూ చెవులు రిక్కించి వింటున్నారు.

'ఇప్పుడిక్కడే వుంటోందా?" అన్నాడు బెల్లిస్తూ

అవునన్నట్టు తలూపి, "సూణ్ణావికొచ్చింది" అంది పవరణగా.

"ఎప్పుడే?" అన్నాడు– చాలా మంచివార్త వింటున్నట్టు.

"నిన్న పొద్దోయి" అంది అదేవిధంగా.

ఇంతలో, చెంబుకోసం కేకేసేడు సుబ్బయ్య. సంగి వంటగదిదగ్గిరికెళ్ళిపోయింది.

దాసు ప్రశ్నలు అయిపోయేయని గ్రహించి–

"అవునె మీయప్ప తిన్నగ మీ యక్కడికే వొచ్చిందా. ముందు మీ పెద్దిగారింటికెల్లిందా?" అన్నాడు గంవంళ్ళ సూరయ్య.

సంగి కెంచేతో ఆ ప్రశ్న కోపం తెప్పించింది.

"నాకు తెల్దు. నాన్తొంగున్నాను" అంది తిరిగైనా చూడకండా.

కమ్మని టీ వాసన ముక్కులోకి, వేడివేడి టీ చెంబు చేతిలోకి రాగానే పోయిన వుత్సాహమల్లా తిరిగొచ్చింది. చెంబు వుషారుగా చేతుల్లో మార్చుకుంటుంటే,

"అవునే! మీయప్ప నాత్రెలుంటాదా?" అన్నాడు దాసు.

# హింస

"యేమో- వుంటాది." అంది సంగి.

"అయితె నన్నోపాలి కలియమని చెప్తావా?" అన్నాడు దాసు. "చెప్తాను" అంది సంగి ఆలోచించకుండా.

ఘొల్లుమన్న జనంతో గొంతుకలిపి పకపక నవ్వుతున్నాడు. దాసు. వెనక్కి తిరిగిన సంగి కళ్ళలో ఆమెత్రుళ్ళిపాటు దాసు గ్రహించలేదు.

•

టీ చల్లారిపోకముందే యిల్లుచేరుకోవాలని గబగబా నడుస్తోంది సంగి. పీతయ్య కిరాణా కొట్టు దాటుతుంటే —

'సంగమ్మో! ఓల్సంగమ్మో! కసింతాగే - వానూవొస్తాను." అంటూ నీలమ్మ పిలుపు విన పడింది. అంతతొందర్లోనూ తక్కున ఆగిపోయింది సంగి.

ఒకచేతిలో - జానెడు నూనెసీసా, చిన్న బెల్లంముక్కా; రెండోచేతిలో పదెడు చింతపండుపుండా పట్టుకుని, పరుగూ నడకగా వచ్చింది పదమూడేళ్ళ పిల్ల.

"అవునే, మీ యప్పొచ్చిందా?" అంది పలకరింపుగా.

సంగి, 'వొచ్చింది." అంది అటుతిరిగి నడుస్తూ.

రెండడుగులేసి—

"యేవలాగున్నా?" అంది నీలి.

"పొద్దున్నుండి ముమ్మారొచ్చినాను - నీతో చెప్పనానికి సంగిమాటలో విస్తారంవుంది.

ముమ్మారొచ్చినా తను దొరక్కపోడానికి కారణంవేంవో చెప్తోంది నీలమ్మ!—

అడివవతల బుడుంవూరు పోవయ్య శేరీకి తనూ తల్లీ వస్సీత కెళ్ళేరు. రానూపోనూ అరు మైళ్ళు. ఏకువననగా నెగిసి పానీవసంత వేసుకుని యింటికిపడ్డ నీలన్ని మోసి అడుతూ బడుతూ యెల్లె యిప్యేళకు" తేలేరు.

"ఆ ముదనష్టపోడు దీపాలెట్టిందాక వొగ్గి వాడు కాడాలె." అంది నీలమ్మ

నీలను అందికావి- యింట్లో యింట్లో మనిషే కదా సంగి! అప్పొచ్చి ఓ రాత్రీ ఓ పగలూ గడిచినా, ఆమెకూడా వింకా వో గడియపాటు దగ్గర కూకోడం వయిందికాదు,

ముందురోజు కూలాడక, కసిన్నిబియ్యం వుంటే, దీపాలెట్టకముందే, తల్లీ కూతురూ గంజి కాచుకు తాగేసేరు. పగలల్లా కంపకోసం యెండలో తిరిగిందేంవో, పందేళకె నిద్దరొచ్చింది సంగికి.

ఓ రాత్రప్పుడు కడుప్పొంగి, వాకిటికితే లేచింది సంగి. వొళ్ళలా నొప్పులు. కళ్ళు బరువులు. కడుపులో అర్సుకుపోయి పేగులు. తడుముకుంటూ వెళ్ళి, తలుపు తీసింది గుమ్మల్లో, మనిషి తొంగునుంటే. యెరికిమ్మాద్రి అనుకుని. చటుక్కున తలుపెసే బోయింది. అలికిడికిలేచి "యెవళ్ళది?" అంది తల్లి.

"యేవిక్కడ తొంగున్నా? అంటూ యివతల కొచ్చింది. "యింట్లో జాగానేదు. అప్పొచ్చింది కదా, పెద్దమ్మకూడ యిక్కడే తొంగుంది" మగతగా జవాబిచ్చి మళ్ళా నిద్రలోపడింది తల్లి, అప్పొచ్చిందంటే, అర్థం చేసుకోడానికి కొంతసేపు పట్టింది,

వాకిటవున్న వొక్కక్షణం వేయి యుగాలుగా తోచింది, గబగబావెళ్ళి తలుపేసేసింది,

చీకట్లో కాళ్ళుముదకూర్చుని. తడుములాడుతుంటే, యెవరిదో తలదొరికింది. "మి యిప్పకోవంవేటే! అటుకాసి తొంగుంది, సూడు!' అంది పెద్దమ్మ. నిముషంలో, అప్ప వెన్నని రకం అమె నాళనాళానా వేడిమినింపుతూ. అమెను పొదువుకుంది,

"అప్పా, వోలప్పా' అని లేపుతుంటే, 'వోలుండనియ్యే రెండురాత్తులె నిద్దరేదట"— అంటూ పెద్దమ్మ దెబ్బలాడింది. నిద్దర్లోనే అక్క కావలించుకోగా వొదిగిపోయింది సంగి.

తెల్లారేక యిలా నీళ్ళైనా పుక్కిలించలేదు. సీనా,యినకూతురు పారొచ్చింది, కాపోళ్ళ గుడ్డెలమీద గడ్డలు పగలెయ్యాలిట! వొసదేమో కమక్కోమంది పిన్నమ్మ. యేలాదూ? మారాజులాగొస్తాది తీసుకెల్లింది తల్లి. అంబళ్ళేలకు పస్తైపోదా? అనుకుంది, సంగి. కాని గుడ్డెమీదే పొద్దుపోయింది. తిరిగొచ్చేంది లగాయితు దిన చెదాలు తలికి వంటసాయం. ఇప్పుడు టీ

"ఎంవీ- మీయప్ప రెండ్రోజులుండదేటే ?" అంది నీలమ్మ.

"ఏంవో. వుంటాదో వుండదో, నా కడగ డానికే తీరడం నేదు" అంది సంగి.

ఇంతలో నీలవుండే నందొచ్చింది.

బతె, నా నెప్పుడొద్దునూ?" అంది నీలి.

"యేం ఎప్పుడు రారాదేటి?" అంది సంగి.

నీలి గొప్పచిక్కులో పడింది. వాడమ్మ పెద్ద తప్పట్టదు. కాని, మునిలిముండ మా కాన్ది పొద్దుగుంకి నరవాత బైటకెల్తొప్పదు. అందులో "అళ్ళంటి" కంటె అసలొప్పదు.

"రేపు మా కెక్కడ కూల్లు నేవు పల్లు లేల కొస్తాను. ఓ సిటం మాటా మంతి అడుకున్నాక, అడివికెసి కలక్కొల్దాం, మీయప్పకి కాటితేంగలంటె మనసుకదా! అలా తేగలు తవ్వుకు రావొచ్చు. మద్దేనేలకి గడ్డీ కోసుకొస్తాం" అంది నీలమ్మ.

నీలమ్మ ఆ వెంటనే తనతో రానందుకు సంగికి కొపం వచ్చింది. అయితే అది బయట పెటలేదు.


'రేపటికి నాకు తీరికైతె, సూద్దంలే!" అంటూ తిరిగైన చూడకుండా, వాళ్ళ వీధికేసి వెళిపోయింది సంగి.

3 3

కొన్ని యిళ్ళల్లో వంటలైపోడంతో, గొల్లవీధిసందులు మరీ చీకట్లుగావున్నాయి. కుండలు



జానపద నృత్యాలలో కరగన్నృత్యం; ఫోటో : వేలూరి రాధాకృష్ణ



మైసూరు జానపద నృత్యాలలో నెమలి నృత్యం:

ఫోటో: వేలూరి రాధాకృష్ణ

కడిగినట్టున్నా. పశువులూ మనుషులూ రొచ్చు లూ. రాత్రుళ్ళు అడంగులు పీళ్ళపోతల్తో. పందు చిత చిత లాడుతోంది. ఎగుడుదిగుడు వాకిళ్ళలో సగం సగం తేలిన బండరాళ్ళమీద, సంగి చూసుకొని అడుగులేస్తోంది

ఓయ్ దేవుడా, నానేం సేతునో ... నోయ్ దేవుడా నానేం సేతునూ ..." అంటూ దేవుణ్ణి పలవిస్తోందో అనిగోంతు.

సంగి జారిపడబోయి. అచుకుని ఆత్రంగా నడిచింది యింటికేసి దడదడలాడే గుండెతో. జవజవలాడే కాళ్ళతో, చూరుకిందినించి తొంగి చూసింది.

చుట్టు యిలారం పాకలోపల ముగ్గురున్నారు రాసివాళ్ళు; చూరుకింద గుమ్మంలో యిద్దరు మగవాళ్ళు వున్నారు. చంపుడు తక్కువ వెలుగులో వాళ్ళంతా . జడిజడి నీడల్లా వున్నారు.

"నువ్వేం సేస్తావే, యెరిదానా నువ్వేటి సెయ్యాలవ్. సెయ్యడానికేమున్న మనసేతినుంది గనకా, ఏం సేసినా. అబ్బ గమంతుడు. అదసెయ్యాల. సిసేతిని నా సేతిల ఎట్నాడు అంటోంది ఎదురింటి సెగిడి సన్నెసమ్మ.

ఆమె మాటలు తల్లి వింటున్నటులేదు పాక మధ్యగా చతికిలబడిపోయి. నడుంరాటకు చేరబడిపోయి. వెలాడిపోయే చేతులు - వాడిలో చెప్పుకుని, యెప్పుడో. ఎనిమిదేళ్ళకితం సంగి తండ్రిపోయినప్పుడు అలా కూచుంది. అదిని కెదురుగా. సెగిడి సన్నెసమ్మా. అ పక్కగా—

పెద్దమ్మా- అమెవెనక. ఏడాది పిల్లడికి పాలిస్తూ. తల్లి చెల్లెలు పిన్నమ్మా కూచున్నారు.

"ఏం సెయ్యనానికైన నీ వశమా నాలుగేళ్ళ కితందాకా నీ నట్టింట పెరిగిన బొట్టె. ఏణ్ణర్థం కితం పండుక్కి. నీ యింట పసుపూ కుంకం పుచ్చుకుంది. యియ్యాళ్ళ వియ్యంటి కానే. నటింట పీకేసి నాలుగు మెతుకు లెట లేస్తోనావు ఎవరో ఎరిగినాని కెట్టినట్టు గుమ్మంలో అకేసి తిందెటినావు... ఏటుంది నీ సేతుల్?" అంది సన్నాసమ్మ.

ఆమె మాటల కెవరూ బదులుచెప్పలేదు. కొంతసేపు. తనూ మతిపోయినటు విలబడిపోయి. అప్పటికి ఎవరూ మాటాడకపోగా, తిన్నగా అప్ప దగ్గిరి కెళ్ళింది — సంగి.

అప్ప- వాళ్ళకు ఎడంగా. చూరు గోడకు దగ్గరగా కూచుంది. ముడుకుల మీద చేతులు ముడుచుకుని. చేతులమీద తల చేరేసి. ఎవరికి కనబడకండా ఏడుస్తోందామె

కొంచెం సేపు చూసి. "అప్పా ఓ లప్పా యిదిగోనే టీయి అంది సంగి.

పెద్దమ్మ అందుకోలేదు. పోని తలన్నా ఎత్త లేదు మళ్ళా అనబోతె—

"అక్కడెక్కడో యెట్టు" అంది పిన్నమ్మ గత్తురు కుంటూ.

ఆమె కంత కోపం దేనికో సంగికి తెలియ లేదు, టీ చెంబు పుట్టిమీద పుంచేసి — వెళ్ళి పొదికట్టున కూచుంది పిల్లి లాగ,

గుమ్మందొద్దునే కూచున్నాడు చిన్నాయన "గూనాత' - పొగాకు పుత్తులూస్తూ. చూరు కింద కూచున్నాడు. లోపల గోడవొద్దున కూచున్న అప్ప. వాళ్ళిద్దరికీ కనిపించడం లేదు. వాళ్ళ చూపులు బయటున్నాయి. కాని. చెవులన్నీ యింట్లోనే వున్నాయి

"అసలిసంత, ఆ కంసాలి గండడు సేసినా డిప్పా' అంది పిన్నమ్మ. పాలు తాగుతున్న పిల్లణ్ణి పాలొదిలించి. అడ్డాల్లో వేసుకుని కుదుపుతూ

పొంవలాంవుడి మీకొచ్చిన కూనీ కేసు లేదా. అందుల్ యీడు సాచ్చికాని కెల్తినాడు, అయేళే. దీనిమీద పోలీసులు కేసెటినారు. యిద్దరూ. ఆ కోరుట్ కాడ తారసపడి పోనారు. ఆ కాడికి, నువ్వెవరో నానెరగనందిట. అ తొత్తు కొడుకప్పుడైన పూరుకోవాలా! దీనెంటున్న మొగోణ్ణి మాయజేసి. కూపిల్నాగేసు. మించొ... మరేటి సేస్తాది— ఒప్పేసుకుంది." అంది పిన్నమ్మ వివరిస్తూ.

ఏడాదిన్నర కితం. అప్పగురించి ఏదో గొడవవడం. చాట్ల మాట్ని ఆడోళ్ళు పూసులేసుకోడం యెవళ్ళో ఏదోఅంటే, పిన్నమ్మ బంగారయ్య ఇంటిమీదికి తగూకెళ్ళడం- అదంతా. సంగికి జ్ఞాపకం వచ్చింది.

"నానాడే అన్నాను, మా పుసురు. మా పిల్లసురు తగిలి. ఏడా తిరక్కుండ. నీ యింట్ల ఎత్తిపోత లోతాయ కంసాలోడ ... అన్నందకొర్నెల్లు దాటిందు. అది పెద్దకొడుక్కి సచ్చినపనయింది. అయితె ఆదిపాపం ఇంకపండనేదు.

"కంసాలోడి ననడేం వెందుకూ... మన బంగారం మంచిదైతే అదేం సెయ్యగలడూ" అన్నాడు చిన్నాయన,

"పొంవెరి మా జాగ పొడిసినావు గాని, మన బంగారానికేటొచ్చింది రయ్యా... కాదు. ఏటిరి టూ" అంటూ ముదలకించింది పెద్దమ్మ.

"దానలినాడు గాని, దానమ్మనాడు గాని. దాని యిజెడు తరాలా- దాని పిన్నమ్మలు, పెద్దమ్మలు, దాని చుట్టాలు పక్కాలు- ఎవ్వరూ ఎవరి సేతా, యేలెత్తి సూపించుకోలేదు మరి, మి కాసి యెవరేనా వున్నారేంవో తండ్రిపొంక సుట్టాలిని నువు సెప్పాలి' అంది పెద్దమ్మ. చిన్నాయన్ని ఎత్తిపొడుస్తూ.

చిన్నాయన నోరెత్తకపోడంచూసి. మళ్ళీ అంది. "ఆ సమ్మందం మీ రెండో అన్న తెచ్చినప్పుడే అన్నాను. ఒద్దురయ్యా పాతూరు గొల్లలు మంచోళ్ళుకారూ. ఆళ్ళకీమనకీ నప్పదురా. ఆళ్ళకి డబ్బేపావనంరా. మనకి గునం పెదానంరా... అని. సిలక్కిసెప్పినట్టు సెప్పేను మీ రూ. మీ వొదినా. "అం, ఆళ్ళకి

# హింస

రెండు దువ్వారాల యిల్లుంది. యాఐ యేో. అరవయోః మేకపిల్లలున్నాయి దున్నుకోడానికో మడి చెక్కుంది. ఆ లెలాబోళ్ళతె మనకేంటి: పిల్ల సుకపడద్ది" అంటూ ఎగబడ్డారు.

"పిల్ల కాపరానికెలినప్పుడు దానికి, దీనికి సెప్పినాను. "అమ్మా: నువు సూడబోతె నిన్న పిల్లవ్ నీ మొగుడు సూడబోతె అన్నదమ్ము లందర్ల, ఆడె. వాదారి. తపింత మంకు వాగు న్నాడు. అలాటోళ్ళ నెదళ్ళ ఏ పురుగుదూరితె, ఆ పురుగేగాని. ఇంకోమాట సెవినెబరు. నిన్ను నీ యత్తోరు పొగాకుపనకు పంపుతాఁవంటారు. నువ్వేంతమాత్రఁ వొప్పుకోకుమీ: "నాకు పొగాకు వోసన పడదను. "వంటకూలికైతె యెల్తాన"ను. లేదంటారూ, "యింట్లో పనిపాట్లు సూస్తాన"ను. అంతేగాని, యెంతమాత్రం పొగాకు పన్లకెల్లకు"— అని సెప్పినాను. "అలాగే" అన్నారిద్దరూ. ఆ తరవాత ఈ సెవి విన్నది, ఆ సెవి నొగ్గేసినారు" అంటూ, తన చెల్లెలి కూతురుయెడల తనెంత బాధ్యత వహించి నదీ వివరించింది పెద్దమ్మ.

అతరవాత, - పొగాకు పందిళ్ళలో, పొగాకు కొట్టలో పనిచేసేవాళ్ళు ఎలాగ చెడిపోతారో, ఎందుకు చెడిపోతారో; అక్కడి దబ్బా, ఆ కొటలో ఘాటు మతులెలాగ చెడగొడతాయో, ఆ విషయాలన్నీ చెప్పింది పెద్దమ్మ.

"అవునూ, మరెక్కడింకే కూల్లు దొరక వంటగదా, అక్కైనా యెందలపడతారూ:" అంది సెగికి సన్యాసమ్మ.

"వినఁవె. మరిప్పుడేటయ్యిందీ:" అంది పిన్నమ్మ. కొంచెంసేపు సన్యాసమ్మ వేపుచూసి, మళ్ళీ అంది," ముందు, దీని రెండో తోటి కోడలూ, నడిపొడబడుచూ మరుగడ్దారు. ఇదెల్లి నాక, "ఇలాక్కాదురా" అని దీన్ని దించివారు. అల్లంకు బయలెళ్ళేదు, దీన్ని బయలదేరిపోయింది.



పితకొక్కతన్ని, ఇంట్లోంచి తగిలేసినారు. గాని, మాటవరసకైన మనతో సెప్పినారా?"

పొదికట్టిన పిల్లిలా కూచున్న సంగికిదంతా వింటూవుంటె, తనింకేదో లోకంలో వున్న ట్టుంది.

తరువాత పాతూరుగొల్లల ఎవ్వు దెప్పు దెవరెవరికి యేయే అన్యాయాలు చేసిందీ

గాథావళి - 211

## "స్వపక్షం"

ఫ్రెంచి అధ్యక్షుడు ఛార్లెస్ డీగోల్‌కు దేశభక్తి చాలా ఎక్కువ అధ్యక్షుడుగా అయన ప్రతిభావంతంగా వ్యవహరించటం వల్లనే ఫ్రాన్సు ఈనాడు అంతర్జాతీయ రాజ కీయాల్లో ప్రధానపాత్ర వహించగలుగు తున్నది.

డిగోల్‌కు చిన్నతనంలో యుద్ధపు ఆట మహా యిష్టంగా వుండేది. తన సోదరులిద్ద రితో కలిసి, బొమ్మ సైనికులతో ఎప్పుడూ ఆటలాడేవాడు. ఓ చోట ఆయన తన చిన్న తనాన్ని గూర్చి చెబుతూ దీన్ని వివరించాడు.

'బొమ్మలతో యుద్ధాలాట ఆడే రోజుల్లో మా పెద్దన్నయ్య ప్సెరీ జర్మనీ పక్షం వుండే వాడు. మా చిన్నన్నయ్య క్జేవియర్ ఇటలీ పక్షం, మరి నేనో: నేను అప్పుడూ, ఇప్పుడూ ఎప్పుడూ ఫ్రాన్సు పక్షమే!!"

మల్లాది హనుమంతరావు

చెప్పింది పెద్దమ్మ కొంతసేపు చెప్పలేక—

"నన్నడిగితె, దాని కాపరంల విప్పులోవిన ఆ సావుకారు గండడి మాట అటుంచు. ఆ అత్త ముండ దొరికితె మూతి పళ్ళిరగబొడ శేద్దును" అంది పిన్నమ్మ-కసంతా కక్కుతూ. సంగికి, ఆమె అంతకసిగా ఏలుండాలో బోదపళ్ళేదు.

అంతవరకూ వింటూ కూర్చున్న గూనాత, అతను సంగికి తల్లి వరస చుటాల్లో చిన్నాత అవుతాడు— అప్పుడేమనుకున్నాడో మరి నోటవున్న పొగాకు పుమ్ము బయటకూసి, గుమ్మం దగ్గిరికి జరిగొచ్చేడు.


"ఇప్పుడా సడువంత ఎందుగ్గాని, జరగవొలి సిందేటో. అది చూడు" అన్నాడు పెద్దమ్మతో. "మన పిల్లలోనె తప్పుందో. ఆ అత్తిలోళ్ళవాలే తప్పుందో మనం చెరగవు: అత్తలోళ్ళదే తప్పని తేలినా ఇప్పుడు మనం చెయ్యగల్గిలేదు. కడుపు దుగధ కొద్ది ఏదో అనుకుంటాఁవు. కాస్సేతే, మర్నాలుగు తిట్లు తిట్టుకుంటాఁవు... అంతే. యిప్పుడు జరగవల్సిందేటో, అదాలో సించండి" అని చుట్టకొనకొరికేడు గూనాత.

కొంతసేపు ఎవరూ మాటాళ్ళేదు. ఆతర వాత, పెద్దమ్మే అంది—

"ఆలోసించడానికీ, మాన్డానికీ ఇందులో ఏటుందీ: యెవరఁనాలోసించినా, యేంతాలో సించినా. యేసినడుగు యెనక్కి తియ్యడఁ వెలాగనే ఆలోసించాల. నన్నడిగితే, యెనకా గొయ్యే. ముందూగొయ్యే... ఇది, పరింకం మీద పట్టుకోతప్పా: తీసినా దక్కదు; తియ్య కున్నా దక్కదు."

"అవునుమరి, యేటన్నానికీ నోరాదు, ఏం చెయ్యడానికి కరనెనాలానిపు." అంది సన్యాసమ్మ బలవరుస్తూ.

అలావీధిచిదిద్ద పెద్దమ్మ సాహసించి. యింటి కొచ్చేసె తీరిపోను. భయఁవది, పోరుగింటి చుటాలున్నారని పట్నంపోయింది. అక్కడ కూలీనాలీ చేసుకు బతుకుతూ కొన్నాళ్ళుపోయేక రావచ్చుననుకుంది. పట్నం మట్టితొక్కిన వొంటొంటి ఆడది. వయసులో వున్నది, ఒకసారి కాలుజారింది— సాఱలా పాయిలాగా నెగ్గఁబంకె. సామాన్యం కాదు. మొదట మోసానికి లొంగిన మనిషి, బలవంతానికి పడిపోయింది. అనద్దం, పద్దం,



దిగజారి దిగజారి సర్కారవు సంజీవమ్మ కంపె నీలో తేలింది.

"ఆ పటున అలాగొచ్చేసే, యెపాల్లోపడి, యే బొంకులో బొంకి, నలుగురుం కమ్ముకు పోదువు. యిప్పుడు, యేఁవనడానికి, యేటు సెప్పడానికి యిష్టఁవ వచ్చిందీ" అన్నాడు గూనాత.

## హింస

నలుగురూ కూడబలుక్కున్నట్టు. "ఒక్కాస్" లాగుతుంటే, సంగితల్లి. జగమ్మకి రోషం వొచ్చింది.

'దానికంత తెలివి లేకలే వుంటే. విన్నూ విన్నూ బతికేవాళ్లంపేలా! "దేహీ"యని మీ యందరి పాదాలటుకోవలేల" అందామె. రోషం గుండెల్లోనె దాచుకుంటూ.

దాంతో. అంతా మళ్ళా తలలు వంచారు. ఎంత తలలొంచినా. వాళ్ళుచెప్పేదాంట్లో మార్పు లేదు.

అదికాదే! నువ్వు కడుపాపికొద్దీ అబో డిబో మనకేవేనా, జరిగేదీ జరక్కొద్దీ కానడం వుందా!" అంది పెద్దమ్మ— చెల్లెలు జవాబివ్వక పోవడంచూసి— సన్యాసమ్మతో.

'అసలాగుంట వొద్దనే అంటోందప్పా: అది లోకం సూసిన మనిసి. దీనికి తలని పుటదూ— ఒకళ్ళు సెపిత యినిపించుకోదూ..." అంది పెద్దమ్మ.

'పేసుకదా!' అంది సన్యాసమ్మ. "ఆకాడికీ"

"పెగే. అయితే. మించొచ్చినప్పుడేం జేస్తావు? నయానో బయానో దాన్నుంచుతావనుక్ ... దాన్నెక్కడెటతాది? యింటెట్ట గల్దా! .. యెట్టి. లోకంతో పొరగల్దా! 'సాలే పోయినా. తిప్పుతాదా"— అంటావు. అసలా గుంట లోకంలో తలెతుకు తిరగల్దా!... యెన్ను కొనో దించుకోనో తిరుగుతాదండాం. యీ లోకం తిన్నగుస్తాదా? .. నీ కళ్ళెదుట అది యింపడ్డా యేం. కళ్ళకనబడకండ యెక్కడో. దానిపాటది పడ్డ యేరు. అందుకే అగుంటొద్దంటోంది. దీనికి బోద పడదు." అని, కొంతసేపాగి, "ఇప్పుడంటె. యింతమందిని నీ గుమ్మానికొచ్చినావు ఏకష్టం వొచ్చినా. సుఖంవొచ్చినా అప్పుడు మెం రాగల్తవా? వస్తే— దరగ్గరుంటవా?" అంది పెద్దమ్మ.

తలలె త్తకపోయినా, తక్కినవాళ్లు కూడా ఈ మాటలే అంటున్నట్టు కనబడ్డారు. జగమ్మకు ఇంక ఆశలేదుగాక లేదని నమ్మకం కలిగి పోయింది. ఆమెగుండె దిగులుతో నిండి పోయింది.

"పోని, నువ్వే దాంతోపాటు పోతానంటావు. పాపపు కూడో. పరువుతక్కువకూడో పిల్లలు. ఆశ్చెట్టిందె పరమాన్నంవు. వినవే. ...కాని. మరీ గుంటో? ఈ గుంటొకటి వుండికదా?" అంది. పెద్దమ్మ సంగిని చూపుతూ.

ముక్కుపచ లారని తనకూతురు. సంగి— బతుకు తలపున పడగానే, జగమ్మకి శోకం ముంచుకొచ్చింది.

కట్టలుతెగిన ఆమె శోకానికి ఈ పారెవరూ అడ్డుకట్టలు వెయ్యలేదు. వేసినా. ఆగేది కాదా దుఃఖం. 'ఓసి, కూతురో! ఓ కూతురా!! ఓరిమ్మో! నాయమ్మో!' అంటూ. గుండెలో గుబులంతా బయటకొచ్చేదాకా. గొంతు అర్సార్చి, పెలుగు రావేదాకా, యేడ్చేడ్చి సొమ్మసిల్లి పూరుకుంది జగమ్మ.

• • •

రాత్రి ఎక్కడ నిద్రపోయిందో. యెలా నిద్రపోయిందో గుర్తులేదు. సంగికి, ఉదయం కళ్ళువిప్పేసరికి చుట్టూ నిశ్శబ్దంగావుంది. చీకటీ వెలుగూ నిండిన పాకలో తను తప్ప యింకెవ్వరూ లేరు.

ఎప్పుడో. యిక్ష్వాకులనాటి తలుపూ. ద్వారబంధం. దాని సందుల్లోంచి వెలుగురేఖలుగా విచ్చుకుంటోంది. చుట్టు గుడిసె నడికప్పుమీద కాణీఅంత కన్నముంది. అందులోంచి వెలుగు దారగా జార్తోంది.

అప్ప వెళిపోయిందనే విషయం చెప్పకుండా నీ మనసున పడగా. ఎక్కణ్ణుంచో మొయ్యలేని దిగులు ముంచుకొచ్చింది సంగికి. ఒక్కక్షణం చిన్నప్పట్లా, బావురుమని ఏడవాలనుకుంది. కాని. ఏడవడం సంగికి నప్పదు.

తలుపు సందుల్లోంచి చెయ్యిపెట్టి గొలుసు పూడదీసింది. ముఖం కడుక్కుని. పుట్టమీద చట్టదించితే, దానికింద సిలవరి గిన్నెలో చల్లంది వుంది. "తల్లి కూలికిపోయిందో. అప్పని అంపకం పెడుతోందో" అనుకుంటూ. కసివ్వి మెతుకులూతిని. తరవాణి తాగేసింది సంగి.

ఆ వెళ యింకెవర్ని చూడదలుచుకోలేదు సంగి. ఎవరితో మాటాడ్డానికీ మనసొప్పడం లేదు. లోపల గడియపెట్టుకుని, నడిమి నిట్రాట నానుకుని ఒంటరిగా కూచుందా పిల్ల.

...నిన్నరాత్రి ఇక్కడె కూచుని తల్లి ఎడ్చింది. ఉన్నదొక్కరోజు - ఆ వొక్కరోజైనా అప్పకి సరదాగా గడవలేదు. ఉదయం లెస్తూనే తనూ అప్పా, ఏం కలిసున్నారో, ఓ

# ఏమిటీ పండుగ?

కాసారంలో; కలువ మొగ్గ
పిలిచిందేమో ?—
రసాతలంలో చంద్రుడు ముగ్గు
తలతో నిలిచాడేమో ?—
ఏవో, అరుపులు వినబడతాయే
ఎవరో, నిలబడ్డం కనబడుతుందే—!!

కాదు కాదు; పద్మాలు వికసించటల్లేదు,
పల్లెటూప్పు తగలట్టంల్లేదు —
పట్టపగలు—పక్కున నవ్వటంల్లేదు!!

కొన్నికోట్ల నయనాల కాంతులు
కొన్నికోట్ల మనో నయనాల వింతలు
కలిస్తే వచ్చిన పండగిది —
తోరణంలో రణం ఉందనుకునేవ్;
మారణంలో రణం ఉందనుకునేవ్:
తోరణంలో తొంగిచూస్తున్నాయ్,—!!

తొంభై తొమ్మిది మూగజీవాలు —
మారణాయుధం ప్రేల్పుడులో
వినిపిస్తున్నాయ్ —!!

మూడు కోట్ల మూగజీవుల బాధలు—
సారాతాగిందొక "యిల్లాలు."
లేకపోతేచూడు; ఎలా "తైతక్క"
లాడుతోందో!!

వీధి చివర అరుగుమీద కొనగా
నుంచొని —
విస్కీ పట్టించి వీధులమ్మట
తిరుగుతోంది —
విసుగులేని గుద్దులాటలో,—
"చీమ టపాకాయొకత్తె"—
ఏవో అరుపులు వినబడతాయే,
ఎవరో నిలబడ్డట్టు కనబడుతుందే —!!
యీ లోకానికి; కాలులో" — ముల్లు
గుచ్చుకుందేమో,

కాకపోతే యేమిటీ అరుపులు
లేకపోతే యేమిటా మెరుపులు!!

వడ్డాది
సత్యనారాయణమూర్తి

అరగంట కలిసున్నారు. యింకా కొత్త తీరే లేదు. తను రాలికిపోయింది.

...అప్పనేదో అంతా వింతగా. కొత్తగా పై మనిషిలా చూసేరు. అప్పలో మార్పు ఏదో సంగికి అర్థంకాలేదు.

...అప్ప తడకల మరుగున స్నానంచేస్తుంటే. తనుపక్కనే నిలబడింది. దాని కళ్ళలో పూర్వపు తళతళా. ముఖంలో ఒకప్పటి చురుకూ లేవు. ముఖం గుండ్రతీరి, మనిషి బరువుగా కనిపించింది. ఆమె ఎరిగిన ఆడపిల్లలందరి వంటి రంగూ. పయ్యెట పొడుగునా తెలగా వుంటుంది. అప్పవీపు భుజాలు కూడా తెల్లగా వున్నాయి. కోమటి బొమ్మర్లా రైకలేసావే" అందుకే అనుకుంది.

అంతకు మించి. అప్పలో మార్పేమీ కనిపించలేదు. కాని, ఆమెనేదో నిప్పున్నావినట్టు చూసేరందరూ. ఆమెను ముట్టుకుంటేనే. చేతులు కాల్తాయన్నట్టు: ఆమె ఇంట్లో వుంటే ఇల్లుమండిపోతుందన్నట్టు. భయపెట్టింది పెద్దమ్మ. తల్లి కూడా, ఆమెతో సమంగా భయపడింది, ఆమె దేన్ని చూసి భయపడిందో. యెందుకంత భయపడాలో అర్థంకాలేదు సంగికి.

ఆమెకు ఒక్క విషయం మాత్రం బాగా బోధపడింది.

తల్లికి, అప్పంటే ఆశ లేకపోలేదు. ఆ ఆశను కోసుకోక తప్పింది కాదు, ఆ ఆశను కోసుకోడం చాలా బాధయ్యుండాలి. అందుకే తల్లి అంతలా ఏడ్చింది.

ఆ యేడుపు ఎప్పటికీ తను మరిచిపోలేదు, ఆ యేడుపు ఇప్పటికీ తన గుండెల్లో వినబడుతోంది.

ఆ శోకన్నం బరువు మొయ్యలేనంతకాగానే, ఆ పిల్ల చప్పున లేచిపోయింది.

ఊరికి ఆవడో, ఆవతపైనో— దూరాన ఓ "శలకుంది". నిర్మానుష్యమైన ఆ శలకలో పట్టపగలే గుండెలు పగలవేసే నిశ్శబ్దం. నడిసముద్రంలో కనిపించే ప్రశాంతత.

ఒకసారి పీలీ, సంగి మరికొందరు పిల్లలూ, దానికి చేరువగావుండే తాటితోపులోకి తేగల కోసం వెళ్ళేరు. ఆ శలకలో పట్టపగలే దెయ్యాలు తారట్లాడతాయనీ, దాన్నిండా పెద్ద నక్కలూ, పాములూ వున్నాయనీ, పెద్దపెద్ద మొగాళ్ళే అక్కడి కొంటిగా వెళ్ళరనీ అనుకున్నారు. మరోసారి గడ్డికోసం వెతుకుతూ ఒంటిగా వెళ్ళింది సంగి. రెండు నిమిషాలు ఒంగొని గడ్డి కోసేసరికి, వెనకనించి వేయిపుట్ల భయం ఆమె వీపుమీద పడింది. ఎవరో వెంట తరిమినట్టు ఇంటికి పరిగెత్తింది సంగి—ఆవేళ.

ఇవేళ గడ్డికంపా. కొడవలీ తీసుకుని, ఆశలక్కేసే నడుస్తోంది సంగి. ఒంటరిగా.

ఆమె శలక చేరుకునేసరికి. జాంవున్నర పొద్దెక్కింది. అక్కడి భయంకరమైన నిశ్శబ్దంగాని, స్మశానాల్లోని ఆ ప్రశాంతతగాని ఆమెని భయపెట్టలేదు. మామూలుగా తోటిపిల్లల్తో పొలాలగట్లమీద గడ్డికోసుకుంటున్నట్టే, అక్కడా పనిచేసుకుంటోంది.

కొంతసేపయాక.

ఎక్కణ్ణించో మేక అరిచిన శబ్దం వినిపించగా, లేచి నిలబడి చూసింది.

దూరాన శలక మధ్యని. ఒక తల్లి మేక మెడ రిక్కించి దిక్కులుచూస్తోంది. కొంచెంసేపు చూసేక ఒక్కడుగు కదిలి, అంతలో సంగివంక తల తిప్పింది. సంగిని చూసిందో యేమో. "మేఁ......" అని ఓసారి అరిచి మళ్ళా మేతలో పడింది.

"నువ్వొకతె వున్నావటే. నాకు తోడూ!" అంటూ సంకి గొణిగింది. 'నాకు నువ్వుతోడూ, నీకు నాతోడూ" అనుకుంటూ పనిచేస్తోంది.

అకస్మాత్తుగా. శలకమధ్య. అలజడి వినిపించింది. లేచిచూస్తే. మేక పరిగెడుతోంది. పది గజాలు పరిగెట్టి. "మేఁ .." అంటూ వెనక్కి తిరిగింది. ఆ వెంటనే, 'మేఁ...మేఁ" అంటూ రెండు మేక పిల్లల ఆర్తనాదం. శలకలో, మేకల్ని ఏదో తరుముతోందనుకుంది సంగి. గడ్డిమధ్య నాలుగైదు జంతువులు అలంగం తిరుగుతున్నాయి, ఆ తరవాత. ఒకమేక పిల్ల చావుకేక. ఆ వెంటనే, తల్లిమేక "బే .." అంటూ బావురు మనడం!

సంగికి ఎందుకు వచ్చిందో, చెప్పరాని ఆవేశం వచ్చింది. ఆమె కెక్కణ్ణుంచి వచ్చిందో, చెప్పరాని ధైర్యం వచ్చింది. చేతిగో "బొరి గుంటె బాగుణ్ణ'నుకుంటూ. చేరువలో రాయి ఒకటి తీసుకుంది. రెండవచేత. కొడవలి గట్టిగా బట్టుకొని. శలక్కడ్డంగా పరిగెత్తింది.

సగం దూరం వెళ్ళేసరికి. శలక మధ్య పాములా పాగే గడ్డి కదలిక కనిపించింది. ఆ కదలిక కేసితిరిగి, ఆ చాలు వెంబడే పరిగెత్తింది. ముండ్ల తుప్పలూ! కటిక రాళ్ళూ— పాదాలూ, పిక్కలూ, తొడలూ, నడుం వరకూ మండిపోతున్నాయి.

పరిగెత్తి పరిగెత్తి వెళ్ళి, తక్కున ఆగిపోయింది సంగి.

తెల్లనిదీ. అక్కడక్కడ చిన్నసల్లని మచ్చలుకలదీ, బంతిలాటిదీ. నిండా పదివారాల వయసులేని . మేకపిల్ల. నాలుక్కాళ్ళూచాచి. "నా పనిసరి" అన్నట్టు పడివుంది.

దాని పొట్టల్లాచీల్చి. పగులు తమ పొట్టన పెట్టుకున్నాయి. అందినంతమేరకు ఆబగా అందిపుచ్చుకుని . అలికిడి వినగానే పారిపోయాయి.

"బేఁ...బేఁ... బేఁ అంటూ భయంబెండిన కళ్ళతో. ముందుకుసాగని కాళ్ళతో. వస్తోంది తల్లి మేక. మధ్యమధ్యఆగి దిక్కులు చూసుకుంటూ. రెండడుగులువేసి. వెనక్కి చూసుకుంటూ వస్తోంది తల్లి మేక.

అలా వచ్చివచ్చి, తన పిల్లనీ. చేరువనే మనిషి నిలనీచూసి ఆగిపోయింది సంగి పక్కకు తప్పుకోగానే పిల్లదగ్గిరికి జంకుతూ జంకుతూ వెళ్ళి. బెదురు బెదురుగా మూ చూసింది ఆ వెంటనే, ఎగిరి ఎగిరిపడుతూ వచ్చిన రెండోమేకపిల్ల. మూ చూస్తున్న తల్లినీ, ఎదురుగా ఎండలో పచ్చి పడివున్న పిల్లనీ ఓరగా చూస్తూ నిలబడిపోయింది.

హృదయవిదారకమైన ఆ రెండిటి అరుపులూ విన్న సంగికి, వాటి కళ్ళల్లో కనిపించే దిక్కుమాలినతనం చూడగానే. విపరీతమైన జాలికలిగి కన్నులు జేవురించేయి.

"మాయముండల్లారా! రాకాసిముండల్లారా! మీ పని సెపతానుండండి" అంటూ చుట్టూ చూసింది సంగి. ఎండిపోయిన తాటిమట్ట ఒకటి తప్ప. ఇంకె ఆయుధమూ దొరకలేదు. 'యియ్యేళ మిమ్మల్ని. ఒకళ్ళనో ఇద్దర్నో సంపిందాక నా ఇంటికిపోను" అంటూ ఆమటనే ఎడంచేతిలోకి తీసుకుని, శలక కడ్డంగా బయల్దేరింది. కనిపించిన తుప్పల్లా కమ్మమట్టతో కొడుతూ "కనిపించండి ముండల్లారా!" అంటోంది కనిపించని నక్కల్నుద్దేశించి.

చిన్నదీ. లోకంతీరెరగనదీ— సంగి. ఆవేళ మొస్తే పూపొడమేతప్ప ఆలోచనలు పోయే అలవాటు లేదా పిల్లకు.

అందుచేతే "తనకు పట్టనిబాధ— ఎవరికో జరిగిన అన్యాయం" అనకుండా ఆ యెండవేళ నక్కలకోసం వెతుకుతోంది.

నక్కలు తనకు చిక్కుతాయా! అనలెక్కడ చిక్కుతాయ్! చిక్కితే తనేం చెయ్యగల్దు! — అనే ప్రశ్నలామెకు తట్టలేదు.

ఆవేగంతో అరుచుకుంటూ అగపడ్డ ప్రతి తుప్పా గాలిస్తోంది. ఆవేశంమరీ పెచ్చుమీరితే కాలికడ్డమైన బండ . రోకటిబండల్ని కంటికెర్రగా బుర్రగా కనిపించే ఆరుద పురుగుల్నీ అకారణంగా చంపేస్తోంది. పొద్దువాటారినా ఆమె వెదకడం ఆపలేదు.

'రండి ముండల్లాలా ముక్కు సెవులు కొడవలెట్టి కోసేస్తాను. మిమ్మల్ని పుప్పుపాతర్లో పూడేస్తాను. మిమ్మల్ని..." ఎన్నెన్ని విధాల హింసించగలదో వర్ణిస్తోంది — సంగి. ★